

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 155 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 06, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# విజయమో.. వీరంగమో !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

### ఆరు నెలలుగా ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరిచేసిన కేంద్రం

### కేంద్రం కుట్రపూరితంగా గెలిచిందా ప్రజా బలంతో గెలిచిందా ?

### ఎన్నికల స్ట్రాంగ్ రూమ్లో ఎన్నికల అధికారులు రాత్రి వేళలో ఎందుకు దూరారు

### అధికార బల ప్రయోగం ఎంత కాలం కొనసాగుతుంది

### దీదీని ఓడించడానికి దిక్కుమాలిన ప్రయత్నాలన్నీ జరిగాయి

### ఓటమిని అంగీకరించని బెంగాల్ మాజీ సీఎం మమత బెనర్జీ

### కేంద్ర ఎన్నికల సంఘం బెంగాల్ ఎన్నికల ఫలితాలు లెక్కలు బయట పెట్టండి

### తమిళనాడులో అన్నమలై బలపడకపోవడానికి కారకులు ఎవరు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :

ముందస్తుగా ఊహించిన విధంగానే బెంగాల్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.దేశాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికల్లో భాగంగానే వెస్ట్ బెంగాల్ రాజకీయాలను తన వైపు లాక్కోవాలని తీవ్రప్రయత్నాలు చేసిందన్నారు.అందులో భాగంగానే ముందస్తుగా బెంగాల్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దీదీపై ఈడి, సిబిఐ, ఐటి,దాడులు చేపట్టిందని గుర్తుకు చేశారు.ఎన్నికలు జరుగుతున్న సమయాల్లో కేంద్ర ప్రభుత్వ బలగాలను కేవలం బెంగాల్ రాష్ట్రంలో దింపడం ప్రభుత్వాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనికి తీసుకోవడం కోసం తీవ్రంగా భయపెట్టిందన్నారు.ఎన్నికల నిర్వహించబడుతున్న సమయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడిన ఎన్నికలకు గాను ఈవీఎంలలో బ్యాటరీల చార్జింగ్ లు ఎన్నికలు ఫలితాలు విడుదలవుతున్న సందర్భంలో 80 నుండి 90 శాతం వరకు కలిగి ఉండడం స్ట్రాంగ్ రూములోని ఈవీఎంల మార్పిడి జరిగిందని స్పష్టంగా తెలిసిపోతుందన్నారు.ఎన్నికల స్ట్రాంగ్ రూములను పగలగొట్టి ఎన్నికల అధికారులు స్ట్రాంగ్ రూములలోనికి చొరబడుతున్న తీరు కేంద్ర రక్షణ బలగాలు స్ట్రాంగ్ రూముల ముందు విధులు నిర్వహిస్తూ ఆయా అధికారులు స్ట్రాంగ్ రూములలోనికి చొరబడుతుండగా వాళ్లకు రక్షణగా నిలువహిస్తున్న తీరు ఎన్నికల నిర్వహణకు పూర్తిగా విరుద్ధమని తెలిసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తన అధికార బాలా ప్రయోగాన్ని బెంగాల్ ప్రభుత్వం పై నిర్మించిందన్నది స్పష్టంగా తెలుస్తుందన్నారు.స్ట్రాంగ్ రూములలోని సీసీ కెమెరాలు సీనియల్సైన్ నెంబరు ఆధారంగా పరిశీలిస్తుండగా రాష్ట్రంలో చాలా చోట్ల స్ట్రాంగ్ రూములు తెరవబడ్డట్టుగా సీసీ కెమెరాలు ఆధారాలు స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికీ

- మిగతా 2లో..

## ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

బెంగాల్‌లో బీజేపీ గెలుపుపై స్పందించిన కేజ్రీవాల్

మోదీ వేవ్ ఉన్నప్పుడే ఢిల్లీ, బెంగాల్‌లో బీజేపీ గెలవలేకపోయిందన్న కేజ్రీవాల్

మోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఎలా గెలిచిందని ప్రశ్న

ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని ఆగ్రహం



3

## సమాజ నిర్మాణంలో సాహస వీరులు

కోయ గిరిజనులతో కొండంత అండ

పోలీసు ఉద్యోగంలో చేరి ప్రతిభ కనబరుస్తున్నారు

అడవి బాట వీడి ఖాకి రాజ్యంలో చేరిపోతున్నారు

కోయ వీరుల సాహసం కొండంత ధైర్యం



2

## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు: ఈటల రాజేందర్

6

## అక్రెడిటేషన్ కమిటీలపై హైకోర్టు మెట్లెక్కిన టీడబ్ల్యూజేఎఫ్

జీవో 229 రద్దు కోరుతూ మరో పిటిషన్

కమిటీల ఏర్పాటుపై వివాదం



6




## దొంగ “బిల్లుల” సంగతేంది

కేయూ హాస్టల్స్ అవినీతిలో అదరగొడుతున్న అధికారులు

కొలిక్కిరాని హాస్టల్ అవినీతి

కలరు పూస్తే అవినీతి అంతా కనుమరుగైపోయినట్లేనా

తప్పుడు బిల్లులు కుప్పలు చేస్తున్నారు

మూట సంచుల బిల్లులన్నీ మాయదారి లెక్కలే

కీలక బిల్లులన్నీ కొత్తగా సృష్టించినవే

అవినీతి బిల్లులన్నీ అవినీతి ఇస్త్రారి లెక్కలేస్తున్నాడు

అకుట్ అధ్యక్షుడు వెంకట్రామ్ రెడ్డి అండతో రెచ్చిపోతున్న ఇస్త్రారి

4

# సమాజ నిర్మాణంలో సాహస వీరులు

**కోయ గిరిజనులతో కొండంత అండ**
**పోలీసు ఉద్యోగంలో చేరి ప్రతిభ కనబరుస్తున్నారు**
**అడవి బాట వీడి ఖాకి రాజ్యంలో చేరిపోతున్నారు**
**కోయ వీరుల సాహసం కొండంత ధైర్యం**

**హన్మకొండ జై భీమ్ న్యూస్ :**

సొంత ప్రయోజనాల కోసం ఆశించకుండా సమాజ నిర్మాణంలో ఒదిగిపోతూ నవ సమాజాన్ని నిర్మించడంలో కోయ గిరిజనుల త్యాగం నవ సమాజ నిర్మాణంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.ఒకప్పుడు ఆదివాసులు అనే పదమే లేనటువంటి సందర్భం మరోవైపు గిరిజనులు అంతంత మాత్రమే నంటూ అవహేళన చేయబడిన పరిస్థితులు వాటన్నిటినీ దాటుకుంటూ ఢిల్లీ సామ్రాజ్యాల వరకు పేరు ప్రఖ్యాతలు సంపాదించిన జ్ఞానవంతులు అధికారులు ఉద్యోగులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాల్లో కోయ గిరిజనుల ప్రావిణ్యత పెరుగుతూనే ఉంది.అడవుల్లో ఉన్నంతకాలం అడవి ప్రాంతాలను రక్షించడమే కాకుండా ప్రకృతి సంపదలకు అండగా నిలిచిన ఏకైక జాతులు వాళ్లేనని చెప్పుకోవాలి.ఆహార పదార్థాల స్వీకరణలో వాళ్లను మించిన పద్ధతులు మరెక్కడ కనపడవు.దేహ దారుఢ్యాన్ని ఉన్నత స్థాయిలో బలపరుచుకునే పద్ధతిని అలవర్చుకున్న కోయ గిరిజనులు ప్రపంచం క్రీడలను అమాంతంగా శాసించగల స్థాయికి ఎదిగారు పోలీస్ ఉద్యోగాలలో చేరుతూ చిన్న స్థాయి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు వాళ్లకు ఉండబడిన కుల ప్రాతిపాదిక సాంప్రదాయాలను పెంపొందిస్తున్నారు.కోయ జాతి లేదా ఇతర గిరిజన తెగలకు చెందిన వారు పోలీస్ సేవల్లో చేరడం (పోలీస్, స్పెషల్ పార్టీ, హోంగార్డ్ మొదలైనవి) చాలా మంచిది ప్రయోజనకరమైనది. దీనివల్ల వ్యక్తిగతంగా వారికే కాకుండా, వారి సమాజానికి, పోలీసు వ్యవస్థకు కూడా అనేక ఉపయోగాలు ఉన్నాయి.

**ప్రధాన ప్రయోజనాలు:**

స్థానిక అవగాహన తెలివితేటలు కోయవాళ్లకు తమ ప్రాంతంలోని అడవులు, రహస్య మార్గాలు, స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంటుంది. ఇది నేరస్తులను పట్టుకోవడంలో, మావోయిస్ట్ నిరోధక చర్యలలో (ఆంటీ నక్సల్స్ ఆపరేషన్) పోలీసులకు ఎంతో సహాయపడుతుంది.

**భాషా నైపుణ్యం:**

స్థానిక గిరిజన భాషా నైపుణ్యాల వల్ల ప్రజలతో మమేకం అవ్వడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, నమ్మకాన్ని పెంపొందించడం సులభమవుతుంది.

**నమ్మకం శాంతిభద్రతలు:**

గిరిజన యువకులు పోలీసుల్లో చేరినప్పుడు, స్థానిక ప్రజలకు పోలీస్ వ్యవస్థపై విశ్వాసం కలుగుతుంది. ఇది శాంతిభద్రతలను కాపాడటంలో, సంఘవిద్రోహ శక్తులను అడ్డుకోవడంలో పోలీసులకు సహాయపడుతుంది.

**ఉపాధి సామాజిక హోదా:**

ఇది వారికి స్థిరమైన, గౌరవప్రదమైన ఉపాధిని కల్పిస్తుంది వారి సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**ధైర్యం, శారీరక దారుఢ్యం**

సహజంగానే గిరిజనులు శారీరకంగా దృఢంగా ఉంటారు, ఇది పోలీస్ విధులకు చాలా అవసరం.ముఖ్యమైన విషయాలు:సమస్యల పరిష్కారం: స్థానిక పోలీసులతో కలిసి పనిచేయడం ద్వారా, గ్రామాల్లోని చిన్న చిన్న సమస్యలను పెద్దవి కాకుండా పరిష్కరించవచ్చు.సామాజిక బాధ్యత: పోలీస్ అవ్వడం అనేది ప్రజలను రక్షించడం, చట్టాన్ని అమలు చేయడం సమాజానికి సేవ చేయడంలో ఒక గొప్ప అవకాశం.మొత్తంగా, కోయవాళ్ళు పోలీస్ సేవల్లో చేరడం వల్ల వారి ప్రాంతంలో శాంతి, భద్రత, అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుంది.

# పీజీ నూతన సిలబస్‌ను సమయానికి సిద్ధం చేయాలి: వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి



**హన్మకొండ, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

2026--27 విద్యా సంవత్సరానికి పీజీ నూతన పాఠ్య ప్రణాళికలను నిర్దిష్ట గడువులోగా సిద్ధం చేయాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి సూచించారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ప్రిన్సిపాళ్లతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం పీజీ, డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్ విధానం అమలు కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా విధానంలో కూడా పలు మార్పులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత బోర్డ్ ఆఫ్ స్టడీస్ అనుమతులను మే 20లోపు పొందించి, పాఠ్య ప్రణాళికలను విశ్వవిద్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. కొత్త సిలబస్‌లో కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీ, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ వంటి ఆధునిక అంశాలను చేర్చాలని, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే రాష్ట్రీయ ఉన్నత విద్యా అభియాన్ (రూసా) నిధులను జూన్ 15లోపు సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడంతో పాటు విద్యార్థులకు ఆధునిక, ఉపయుక్తమైన విద్య అందించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# విజయమో... వీరంగమో..

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల వాటిని గుర్తించి పసిగట్టకపోవడం ఫలితాలు తారుమారు చేయబడ్డాయని తేలిపోతుందన్నారు.ప్రజల ఓట్లతో గెలిచామని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం జాతీయ ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహించిన విధానంలో నియోజకవర్గాలుగా పోలైన ఓట్ల శాతం ఎన్నికల తర్వాత నియోజకవర్గాలుగా అభ్యర్థులు గెలిచిన ఓట్ల శాతాన్ని జాతీయ ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు లెక్కల ఆధారాలను పత్రిక రూపంలో గానీ అధికారిక రూపంలో గానీ కేంద్ర ఎన్నికల వెబ్సైట్లో రూపంలో గానీ విడుదల చేయకపోవడం క్షేత్రస్థాయి అనుమానాలకు దారితీస్తుందన్నారు.జాతీయ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఎన్నికల విధానం పట్ల సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని సుమోటో కేసుగా నమోదు చేసుకుంటూ బెంగాల్ రాష్ట్రంలోని ఎన్నికల నిర్వహించబడిన విధానంపై నివృత్తి పరచడం కోసం సీసీటీవీ ఫుటేజ్ ల ఆధారంగా నిజ నిజాలను దేశ ప్రజలకు తెలియజేసే విధంగా కేసు విచారణ కొనసాగించాలని తెలిపారు.అదే సందర్భంలో బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించిన నియోజకవర్గాల వివరాలు ఓట్ల నమోదు చేయబడిన విధానాన్ని ఈవీఎం మిషన్స్ ఆధారంగా లెక్కించబడిన ఓట్ల శాతాన్ని భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా లిఖితపూర్వకమైన శ్వేత పత్రాన్ని విడుదల చేస్తూ విడుదల చేసిన లెక్కల ఆధారంగా పార్లమెంట్లో ప్రత్యేక చర్చకు ఆహ్వానం తెలుపాలని తద్వారా బెంగాల్ ఎన్నికల నిర్వహణ ఎలాంటి లోటుపాట్లు జరగలేదని దేశ ప్రజలకు తెలియజేసిన వారు అవుతారని సూచించారు.బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఓడించడానికి బిజెపి ప్రభుత్వం చేసిన కరుడుగట్టిన కుట్రలను దేశ ప్రజలు ముందస్తుగానే పసిగట్టారని తెలుపుతూ మమతా బెనర్జీ పోటీలో నిలిచిన నియోజకవర్గం ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారులు 18 రౌండ్ల రూపంలో వెల్లడిస్తూ ఉండగా ఎనిమిదవ రౌండ్ పూర్తయ్యేసరికి 7 వేల ఆదిత్యంలో సాగుతున్న మమతా బెనర్జీ తప్పకుండా గెలుస్తుందని భావించిన కేంద్ర ప్రభుత్వ నాయకులు రాష్ట్ర పరిధిలోని నాయకులచే ఎనిమిదవ రౌండ్ పూర్తయిన తదుపరి ఓట్ల లెక్కింపు నిలుపుదల చేయించి కౌంటింగ్ సెంటర్లో ఉన్న మమతా బెనర్జీ అనునాయులను కౌంటింగ్ అధికారుల ముందే విపరీతంగా కొట్టి బయటకు నెట్టేసి ఈవీఎంలు మార్చేసి చివరకు మమతా బెనర్జీ ఓడిపోయినట్లు ఫలితాలు వెల్లడించడం పట్ల జాతీయ ఎన్నికల కమిషన్ ఏ విధమైనటువంటి సమాధానంతో ముందుకు వస్తుందో వేచి చూడాలన్నారు.బిజెపి గెలిసిన సీట్లలో 100 సీట్లు టీఎంసీ పార్టీకి చెందినవేనని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టంగా తెలియజేయడం పట్ల 100 సీట్లలో బిజెపి లూటీ జెసి గెలిసిందని దీదీ ఘాటుగా స్పందించిన తీరు తెలియ జేస్తుందన్నారు. జాతీయ ఎన్నికల కమిషన్ను ఏకంగా బిజెపి కమిషన్ గా పిలుస్తూ ఎద్దేవా చేయడమే కాకుండా అవహేళన చేశారన్నారు.బిజెపి బెంగాల్ రాష్ట్ర ఎన్నికల్లో లూటీ చేసి గెలిచిందని ఎన్నికల కమిషన్ బిజెపి పార్టీకి పక్షపాతిగా మారిందని సీఎం మమత బెనర్జీ మండిపాటు



వ్యక్తం చేయడం దేశ ప్రజల్లో కలవరం రెపిందన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ కున్న సోషల్ మీడియా బెంగాల్ రాజకీయ ఎన్నికల గెలుపు పట్ల టీఎంసీ పార్టీని వ్యంగంగా చూపిస్తూ అవహేళన చేస్తూ పోస్టులు చేయడం దేశ ప్రజల్ని బెంగాల్ ప్రజల్ని మానసికంగా వేధిస్తుందన్నారు.గెలిచిన గంటలోపే బిజెపి పార్టీకి చెందిన వ్యక్తులు బెంగాల్ రాష్ట్రంలో చాలా చోట్ల పెద్ద ఎత్తున విధ్వంసాలు సృష్టిస్తూ పలు ప్రధాన ప్రాంతాల్లో షాపులను ఇండ్లను ధ్వంసం చేయడం టిఎంసి పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడడం కేంద్ర బలగాలు వాటినన్నిటిని దగ్గరుండి వీక్షిస్తుండడం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జరిగిన దాడులుగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.పైగా రాష్ట్ర ప్రభుత్వ బలగాలు కేంద్ర ప్రభుత్వ బలగాలు అలాంటి భయంకరమైన విధ్వంసాలను కనీసం పరిగణలోకి తీసుకోకుండా పరిస్థితులను చక్కదిద్దకుండా అల్లరి మూకలను కట్టడి చేయకుండా కేసులు కట్టకుండా జరిగిన విద్వాంసా లన్నీటిని దగ్గరుండి చూస్తూ మౌనంగా ఉండడం దేశంలో కొత్త రకమైన చట్టాన్ని ప్రవేశపెట్టినట్టుగా ఉందన్నారు.ప్రజలను ఇంతలా భయపెట్టించి ఎన్నికల కమిషన్ సహాయంతో ఈవీఎంల రూపురేఖలను మారుస్తూ గెలుపొందిన బిజెపి ఆనందమయంలో పడి జాతీయ బిజెపి పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకోవడం వినడానికి విడ్డూరంగా ఉందన్నారు.దేశ భవిష్యత్తుపై దాడి చేస్తున్న మోడీ, అమిత్ షా, లు కాశయం ముసుగులో దేశాన్ని కమ్మేస్తున్నారని తెలిపారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఏ విధంగా నైనా ఉన్నప్పటికిని తమిళనాడు ఎన్నికల్లో బిజెపి పార్టీకి ప్రాతినిధ్యం వహించిన అన్నమలై మాజీ ఐపీఎస్ అధికారుడన్న సంగతిని ఎవరు మర్చిపోకూడదని దేశం పట్ల రాష్ట్రం పట్ల అత్యంత విలువగల పట్టున్న నాయకునిగా భవిష్యత్తులో బిజెపి జాతీయస్థాయి నాయకత్వాన్ని ప్రభావితం చేయగల పరిజ్ఞానం కలిగిన నాయకునిగా అన్నమలై ఉన్నందునే మూడు రాష్ట్రాల్లో గెలుపొందిన బిజెపి తమిళనాడులో గెలవకుండా నిలువరించింది కేంద్ర ప్రభుత్వమే నన్న సంగతిని దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు.వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో మమతా బెనర్జీని ఓడించడానికి కేంద్ర ప్రభుత్వమైన బిజెపి ఒంటరిగా పోటీలో ఎందుకు నిలవలేదని నిలదీశారు.ఇన్ని కుట్రలు చేశాక కూడా ఎన్నికల కమిషన్ బిజెపి ప్రభుత్వానికి అండగా ఉంటుందని అందువల్ల బెంగాల్ ప్రభుత్వంపై మమతా బెనర్జీ పై పలు రకాల కేసులు బనాయిస్తున్నప్పటికీ కూడా కేవలం ఒక్క మహిళను ఎదిరించడానికి భారతదేశంలో ఉన్న బిజెపి నాయకులు అంతా మూకుమ్మడిగా రాజకీయ యుద్ధం చేసినప్పటికిని చివరకు మహిళా నేతను జయించడానికి ఈవీఎంలే సహకరించాయన్నది దేశ ప్రజలు బలంగా నమ్ముతున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వానికి జాతీయ ఎన్నికల కమిషన్ కి నిజాయితీ ఉంటే బెంగాల్ ఎన్నికల ఫలితాల లెక్కల ఆధారాలను అధికారికంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దేశ భవిష్యత్తుపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహకారం అందిస్తూ దేశ భవిష్యత్తు నాశనంలో పాలి భాగస్తులు అవుతున్న జాతీయ ఎన్నికల కమిషన్ అత్యున్నత న్యాయస్థానాలు దేశ ప్రజలకు ఎనిమిదవైనటువంటి సమాధానాన్ని తెలియపరుస్తారో అధికారికంగా దేశ ప్రజలకు బహిరంగ ప్రకటనతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మొన్న బీహార్ నేడు బెంగాల్ ఈ విధంగా జాతీయ ఎన్నికల కమిషన్ సంస్థను చేతుల్లో పెట్టుకొని దేశ భవిష్యత్తును అంధకారంలోనికి నెట్టివేస్తున్న ఎన్నికల విధానం మార్చబడనంతకాలం దేశంలో ఇలాంటి దగుల్బాజీ గెలుపులు సర్వసాధారణమైపోతాయని దానిని అంతటిని గర్వంతో కూడిన విజయంగా పరిగణించుకుంటూ గంతులు వేస్తూ చిందులు వేస్తూ దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తూ ధ్వంసం చేస్తూ బిజెపి పార్టీకి చెందిన కొంతమంది బిజెపి పార్టీ శ్రేణులు దేశ ప్రజల పట్ల విధ్వంసాలు సృష్టిస్తూనే ఉంటారని సూటిగా తెలియజేశారు.పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు ఆత్మ అభిమానం కలిగిన వ్యక్తులు బెంగాల్ ఎన్నికలపై విశ్లేషణతో కూడిన సమాధాలను సోషల్ మీడియాలో దేశ ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం... ప్రాణాలకు ముప్పు!





**రైతులకు అవగాహన - అధికారుల కఠిన చర్యలు అవసరం**
**ప్రమాదాలకు దారి తీస్తున్న నిర్లక్ష్యపు పద్ధతులు**

**హైద్రాబాద్, 05 మే 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల్లో పంట కోతల అనంతరం వడ్లు, మొక్కజొన్నలను రహదారులపై ఆరబెట్టడం సాధారణంగా కనిపించే పరిస్థితి. అయితే ఈ అలవాటు ఇప్పుడు వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ముఖ్యంగా రాత్రివేళల్లో ధాన్యాన్ని నల్లని తార్పులతో కప్పి ఉంచడం వల్ల అవి రహదారిపై స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని స్టేట్ క్రైమ్ బ్యూరో ప్రతినిధి అనిల్ కాందారి తెలిపారు.

**రాత్రివేళల్లో కనిపించని ప్రమాదం**

పగలు వేళల్లో కొంతవరకు కనిపించే ఈ ధాన్యం, రాత్రివేళల్లో పూర్తిగా కనిపించకుండా పోతుంది. నల్ల తార్పులు రహదారి రంగులో కలిసిపోవడంతో డ్రైవర్లు ముందుగానే అంచనా వేయలేకపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తగినంత వీధి దీపాలు లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

**జారిపడుతున్న వాహనాలు - పెరుగుతున్న ప్రమాదాలు**

ఇటీవల జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో రహదారులపై ఆరబెట్టిన ధాన్యం ప్రధాన కారణంగా బయటపడుతోంది. వాహనాలు వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో ధాన్యం మీదుగా వెళ్లడంతో టైర్లు జారిపడి వాహనాలు అదుపుతప్పుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడుతున్న ఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి.

**అవగాహన లోపమే ప్రధాన కారణం - అధికారుల జోక్యం అత్యవసరం**

పంటను త్వరగా ఆరబెట్టాలనే ఉద్దేశంతో రైతులు రహదారులను వినియోగిస్తున్నప్పటికీ, ఇది ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తోందనే అవగాహన చాలా మందిలో లేదు. హెచ్చరిక బోర్డులు లేకుండా రహదారి మధ్యలోనే ధాన్యం పరచడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గ్రామపంచాయతీలు, పోలీస్ శాఖలు కలిసి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రహదారులపై ధాన్యం ఆరబెట్టడాన్ని నియంత్రించే నిబంధనలు కఠినంగా అమలు చేసి, అవసరమైతే జరిమానాలు విధించడం ద్వారా నియంత్రణ తీసుకురావాలి. మొత్తానికి, రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం చిన్న విషయం కాదని, అది ప్రాణాలకు ముప్పుగా మారుతోందని స్పష్టమవుతోంది. రైతులు, అధికారులు, వాహనదారులు అందరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే ఈ ప్రమాదాలను తగ్గించగలమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



"పంటతో పాటు ప్రాణాలను కూడా కాపాడు కుందాం" అనే సందేశంతో సమాజంలో విస్తృత అవగాహన అత్యవసరం ఉంది.

**- అనిల్ కాందారి, స్టేట్ క్రైమ్ బ్యూరో**

# నల్గొండలో ధాన్యం సేకరణపై హై అలర్ట్





### 15 రోజుల్లో లక్ష్యం పూర్తి చేయాలి..కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాలు

**నల్గొండ (జై భీమ్ న్యూస్)**

నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రానున్న 15 రోజులు యుద్ధ ప్రాతిపదికన పనిచేసి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి కఠిన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం చిట్యాల మండలం పెదకాపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రం, వట్టిమర్తి రైస్ మిల్లును స్వయంగా తనిఖీ చేసిన కమిషనర్, అనంతరం సూర్యాపేటకు వెళ్తూ మార్గమధ్యంలో కామినేని ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ధాన్యం సేకరణ పనితీరు బాగుందని అభినందించినప్పటికీ, ఇంకా వేగం పెంచాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా తక్కువ సేకరణ ఉన్న కేంద్రాలు, పెండింగ్‌లో ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాలని, రైతులకు చెల్లింపులు ఎలాంటి జాప్యం లేకుండా చేయాలని సూచించారు. తూకం, రవాణా, హమాలి, మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా సమన్వయం చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన వాహనాల కేటాయింపును ప్రతిరోజూ సమీక్షిస్తూ, అవసరమైతే అదనపు వాహనాలను సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్పోర్ట్ అధికారులను ఆదేశించారు. హమాలీల కొరత ఉన్నచోట సమీప ప్రాంతాల నుంచి కార్మికులను వెంటనే సమీకరించాలని సూచించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రైతులు, సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో టెంట్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. టార్పాలిన్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలు అన్ని కేంద్రాల్లో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన టార్పాలిన్లు అందజేసిందని, మిల్లర్ల చార్జీలు చెల్లించిందని, బాయిల్డ్ రైస్ టార్గెట్ ముందుగానే కేటాయించిందని కమిషనర్ తెలిపారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా 11 కోట్ల కొత్త గన్ని బ్యాగులు సమకూర్చినట్లు వెల్లడించారు. అందువల్ల మిల్లర్లు పూర్తి సహకారం అందించి, వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్‌లోడ్ చేయాలని కోరారు. "ఎక్కడైనా నిర్లక్ష్యం సహించం. అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సమస్యలు రాకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలి" అని కమిషనర్ హెచ్చరించారు. ఇక జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సమీక్షలో వివరాలు వెల్లడిస్తూ, జిల్లాలో రబీ ధాన్యం సేకరణ కోసం 457 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ధాన్యం తరలింపుకు 800 లారీలు కేటాయించామని తెలిపారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ వేగంగా జరిగేలా అవసరమైన హమాలీలను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజూ టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా సేకరణపై సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సహా పౌరసరఫరాలు, ట్రాన్స్పోర్ట్, సహకార, మార్కెటింగ్, రెవెన్యూ శాఖల అధికారులు ధాన్యం సేకరణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. "ఈ 15 రోజులు కీలకం... ప్రతి అధికారి, ప్రతి భాగస్వామి బాధ్యతగా పనిచేస్తేనే ధాన్యం సేకరణ లక్ష్యం సాధ్యం" అని కమిషనర్ స్పష్టం చేశారు.

# పరకాల మహిళా డెయిరీకి ఊతం

### బీఎంసీయూల ద్వారా పాల సేకరణకు కార్యాచరణ

**హన్మకొండ, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

పరకాల మహిళా డెయిరీ కార్యకలాపాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు (బిఎంసియూస్) కీలకంగా ఉపయోగపడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఈ డెయిరీ ప్రాజెక్ట్ దోహదం చేయాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి డెయిరీ కార్యకలాపాల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ అధికారులు, ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా పరకాల మహిళా డెయిరీకి సంబంధించి పాలు సేకరణ, బీఎంసీయూల ఏర్పాటు, పాల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ వ్యూహాలు, హెచ్‌ఆర్ సిబ్బంది నియామకం వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి దశలో నాలుగు బీఎంసీయూలను ఏర్పాటు చేసి డెయిరీ కార్యకలాపాలను ప్రారంభించేందుకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. బీఎంసీయూల ద్వారా పాలు సేకరణను పటిష్టంగా నిర్వహిస్తూ, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఉత్పత్తులను వినియోగదారులకు చేరువ చేయడానికి ప్రత్యేక అవుట్‌లెట్లను గుర్తించాలని అన్నారు. పరకాల మహిళా డెయిరీ ద్వారా నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందించడమే లక్ష్యమని పేర్కొంటూ, "నిజాయతీ, నిబద్ధతే మా పెట్టుబడి" అనే నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా సంగెం మండలంలో సిద్ధంగా ఉన్న బీఎంసీయూను తొలుత ప్రారంభించాలని, డెయిరీకి పాలు సరఫరా చేసే మహిళలకు వారంరోజుల రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వాలని, దానికి అనుగుణంగా బ్యాచ్‌ల వారీగా జాబితాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ డీఆర్డీవోలు మేన శ్రీను, నాగ పద్మజ, వరంగల్ జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీపీఎం సరిత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరకాల మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.



# ఘనంగా రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా






### రైతు అభివృద్ధికి దోహదం: ఎంపీ కడియం కావ్య

**హన్మకొండ, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఆమెతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. ముందుగా మేళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక మరియు సాంకేతిక స్టాళ్లను సందర్శించిన ప్రజాప్రతినిధులు రైతులతో మమేకమయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలపై అధికారులు అందిస్తున్న వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఈ మెగా రైతు మేళా రైతుల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వివరించారు. వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో అందజేస్తూ రైతులకు సహాయం చేస్తున్నామని చెప్పారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల విభిన్నీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ, సన్న బియ్యం ఉత్పత్తికి ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా, వరంగల్--హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు భారీగా పాల్గొన్నారు. ఈ మెగా రైతు మేళా ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరగడంతో పాటు వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలు కలుగనున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## సీసీ కెమెరాలో చిక్కిన చైన్ స్నాచర్..

### గుర్తిస్తే సమాచారం ఇవ్వండి



**హన్మకొండ, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

నగరంలోని బొక్కలగడ్డ ప్రాంతంలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. బుధవారం ఉదయం సిటిజన్ ఫంక్షన్ హాల్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటనతో ప్రాంతీయ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సమీపం లోని సీసీ కెమెరాలను పరిశీలించగా నింది తుడు స్పష్టంగా కనిపించాడు. పోలీసులు విడుదల చేసిన వివరాల ప్రకారం, నిందితుడు గ్రీన్ కలర్ టీ-షర్ట్, నల్ల ప్యాంట్, క్యాప్ ధరించి ఉన్నాడు. ఈ దృశ్యాల ఆధారంగా నిందితుడిని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని హనుమకొండ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ప్రజలను కోరారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## మాతృమూర్తికి మరువలేని గౌరవం

### ఆధునిక సేవలో అత్యంత గౌరవాలు
### ఎంత సేవ చేస్తే అంత గుర్తింపు లభిస్తుంది
### మాతృమూర్తి డాక్టర్ అనిత రెడ్డి సేవలను కొనియాడుతున్న సమాజం
### డాక్టర్ అనితా రెడ్డికి ఉత్తమ మాతృమూర్తిగా ఘన సన్మానం





**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

అంజలీ మీడియా గ్రూప్స్ సంస్థ, వరంగల్ వారు అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డికి వారు సమాజానికి, అనాథలకు, దివ్యాంగులకి, మహిళలకు, వృద్ధులకు, అంధులకు గత 30 సంవత్సరాలుగా నిస్వార్థంగా అందిస్తున్న సేవలను,గుర్తించి డాక్టర్ అనితా రెడ్డికి అందరి టివి, అంజలీ మీడియా గ్రూప్ వారు నిర్వహించిన మదర్స్ డే సంబరాలను మాతృ శక్తి మహోత్సవం పేరట నిర్వహించి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళా మాతృమూర్తులను గుర్తించి ఉత్తమ మాతృమూర్తి గా అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు అందులో డాక్టర్ అనితా రెడ్డి ఉత్తమ కాకతీయ మాతృమూర్తి అవార్డును అందుకున్నారు, అనితా రెడ్డి సమాజ సేవలను గుర్తించి అవార్డు ఎంపిక చేసామని సంస్థ నిర్వహకులు కామిశెట్టి రాజు పటేల్ తెలియచేసారు ఈ సందర్భంగా కామిశెట్టి రాజు మాట్లాడుతూ మదర్స్ డే -2026 కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి వివిధ అవార్డులకు ఎంపిక చేసామని అందులో అత్యుత్తమ సామాజిక సేవలను అందిస్తు, ఎందరో అనాథలకు అమ్మ ప్రేమ ని అందిస్తు, మహిళా సాధికారతకు దారితీసే మార్పుకు ధైర్యంగా నాయకత్వం వహిస్తు మహిళలో చైతన్యం, మార్పు తెస్తు ఎందరికో స్పూర్తిగా నిలుస్తున్న డాక్టర్ అనితా రెడ్డి ని ఘనంగా అవార్డు తో సన్మానించడమేకాక, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిలిచామని అన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు ఎంపిక కావడం అది నా సేవలకు గుర్తింపుగా లభించినందుకు చాలా ఆనందంగా ఉందని , అవార్డు గ్రహీతగా, అతిథిగా ఒకే వేదికను పంచుకోవడం గర్వంగా ఉందని, మాతృమూర్తులను సన్మానించడం అంటే సృష్టి ని గౌరవించడం అందుకే ఈ కార్యక్రమం నచ్చిందని అన్నారు, అంజలీ మీడియా గ్రూప్ వారిని అభినందించారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, కామిశెట్టి రాజు, విజయలక్ష్మి, సరళ, విష్ణు, సిరాజుద్దిన్, శ్రీమన్నారాయణ, లక్షీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో బీజేపీ బెంగాల్‌లోకి ఎలా ప్రవేశించిందో చెప్పాలని నిలదీశారు. మోదీ వేవ్ బాగా ఉన్న సమయంలోనూ ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో బీజేపీ గెలవలేకపోయిందని అన్నారు. 2015లో ఢిల్లీలో, 2016లో బెంగాల్‌లో బీజేపీకి మూడు సీట్ల చొప్పున మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. కానీ మోదీ ప్రజాదరణ అట్టడుగు స్థాయికి పడిపోయిన ప్రస్తుత సమయంలో అవే ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో ఎలా గెలిచిందో చెప్పాలని అన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. మన దేశం ప్రస్తుతం అతిపెద్ద సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2025 ఢిల్లీ ఎన్నికల్లో తన ఓటమిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేందుకు 'ఓట్ల తొలగింపు' అనే వ్యూహాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. 2025లో ఢిల్లీలో, ఇప్పుడు బెంగాల్‌లో జరిగింది ఇదే అని తెలిపారు. తాను జైలుకు వెళ్లకముందు తన నియోజకవర్గంలో 1.48 లక్షల ఓట్లు ఉండేవని, తాను తిరిగి వచ్చేసరికి అవి 1.06 లక్షలకు పడిపోయాయని తెలిపారు. కేవలం ఆరు నెలల్లో 42 వేల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. అంతకుముందు ఎన్నికల్లో తాను 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానని, కానీ ఓట్ల తొలగింపు తర్వాత మూడు వేల ఓట్లతో ఓడిపోవాల్సి వచ్చిందని అన్నారు. మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్రాల్లో కూడా ఇలాగే జరిగిందని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# రెవెన్యూ శాఖలో భారీ బదిలీలు

27 మంది అధికారులకు స్థానచలనం




**హైద్రాబాద్, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

పరిపాలనా సౌలభ్యం, పనితీరు మెరుగుదల లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో కీలక మార్పులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు సహా మొత్తం 27 మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో భాగంగా బి. హరిసింగ్‌ను సూర్యాపేట అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా, డి. రాజ్యలక్ష్మిని పెద్దపల్లి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. సంగారెడ్డి అదనపు కలెక్టర్ ఆర్. డీ. మాధురిని నల్గొండ ఐడసీఏడీ (ఐ అండ్ క్యాడ్) స్పెషల్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. టీఎల్. సంగీతను సంగారెడ్డి అదనపు కలెక్టర్‌గా, మధు మోహన్‌ను గద్వాల అదనపు కలెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ నియమించారు. ఇక జిల్లా రెవెన్యూ అధికారుల (డీఆర్వో) స్థాయిలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. బి. గీతను నిజామాబాద్ డీఆర్వోగా, ఎస్. పద్మావతిని భద్రాద్రి కొత్తగూడెం డీఆర్వోగా, బి. స్రవంతిని ఆదిలాబాద్ డీఆర్వోగా నియమించారు. అలాగే ఎన్. రాజేందర్ రెడ్డిని సిరిసిల్ల ఆర్డీవోగా, ఎం. శర్మిలను ఉట్నూర్ ఆర్డీవోగా, ఎం. విజయ కుమారిని బోధన్ ఆర్డీవోగా పోస్టింగ్ ఇచ్చారు. ఎస్. రమణా రెడ్డి మిర్యాలగూడ ఆర్డీవోగా బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన అధికారులు తక్షణమే కొత్త స్థానాల్లో విధుల్లో చేరాలని, రిలీవల్ తేదీలు మరియు జాయినింగ్ వివరాలను ప్రభుత్వానికి తెలియజేయాలని స్పష్టం చేశారు. ఈ జాబితాలో వెయిటింగ్‌లో ఉన్నవారు, వివిధ శాఖల్లో డెప్యుటేషన్‌పై పనిచేస్తున్నవారు కూడా ఉన్నారు. కాగా, డిప్యూటీ కలెక్టర్ ఆర్.వీ. రాధాబాయిని తదుపరి పోస్టింగ్ కోసం రెవెన్యూ శాఖలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ భారీ స్థాయి బదిలీలతో పరిపాలనా వ్యవస్థలో వేగం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# స్మార్ట్ సిటీ పనులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభం

మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ



**హనుమకొండ/వరంగల్, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జిడబ్ల్యూఎస్ఎస్సిఎల్) ఆధ్వర్యంలో భద్రకాళి బండ్ ప్రాంతంలో చేపట్టిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఒ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖలు ఘనంగా ప్రారంభించారు. బల్దియా పరిధిలోని 29వ డివిజన్‌లో భద్రకాళి బండ్ (పోతన రోడ్డు వైపు) వద్ద సుమారు రూ.84.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు నగర సౌందర్యాన్ని మరింత పెంచడంతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదం చేయనున్నాయి. అనంతరం నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లి ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. ఈ గృహాలు పేదల గృహ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ఒ బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కార్పొరేటర్ జున్ను షిభారాణి తదితరులు పాల్గొన్నారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక ఆకర్షణలు, నివాస వసతులు పెంపుదల వంటి అంశాల్లో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రులు తెలిపారు.

## రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం: పొంగులేటి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హనుమకొండలో జరిగిన 'మెగా రైతు మేళా'లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందని... కానీ తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడేస్తూనే, రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. గత హయాంలో 'వరి వేస్తే ఉరి' అన్న పరిస్థితులు ఉండేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు భరోసా కల్పిస్తూ సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వంగా నిలిచిందని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎకరానికి రూ. 12 వేల ఆర్థిక సాయంతో పాటు అత్యాధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1,200 కోట్లు చెల్లించిందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతును రాజు చేసే వరకు తమ ప్రభుత్వం విశ్రమించబోదని, ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# దొంగ “బిల్లుల” సంగతేంది

**కేయూ హాస్టల్స్ అవినీతిలో అదరగొడుతున్న అధికారులు**
**కొలిక్కిరాని హాస్టల్ అవినీతి**
**కలరు పూస్తే అవినీతి అంతా కనుమరుగైపోయినట్లేనా**
**తప్పుడు బిల్లులు కుప్పలు చేస్తున్నారు**
**మూట సంచుల బిల్లులన్నీ మాయదారి లెక్కలే**
**కీలక బిల్లులన్నీ కొత్తగా సృష్టించినవే**
**అవినీతి బిల్లులన్నీ అవినీతి ఇస్తారి లెక్కలేస్తున్నాడు**
**అకుట్ అధ్యక్షుడు వెంకట్రామ్ రెడ్డి అండతో రెచ్చిపోతున్న ఇస్తారి**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో హాస్టల్ అవినీతి లెక్కల బాగోతం రోజుకో మలుపు తిరుగుతూ అవినీతి విచారణలో భాగంగా ఉన్నతాధికారులను అభాసపాలు చేస్తుంది. కమిటీ విచారణలో అవినీతిపరుడైని ఇస్తారిని కమిటీలో కెళ్ళి తొలగించాలని ఇప్పటికే విద్యార్థులు లెక్కలేనన్నిసార్లు వీసి,రిజిస్ట్రార్లకు,లిఖితపూర్వకంగా తెలపడంతో పాటు అవినీతిపరుడని కమిటీ నివేదిక ద్వారా నిరూపితమైన వ్యక్తిని కమిటీలో ఎలా వేస్తారు అంటూ ఉన్నతాధికారులను విద్యార్థి సంఘాల నాయకులు నిలదీసిన సందర్భాలు ఎన్నో కలవు. అలాంటి వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా అకుట్ అధ్యక్షుడు ఆచార్య వెంకట్రామ్ రెడ్డి విచారణ కమిటీ సభ్యుడైన ఇస్తారి ప్రాబల్యం తోటి కేయూ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ చేతులు కట్టేసినంత పనిచేస్తూ ప్రస్తుత అకుట్ జనరల్ సెక్రెటరీ మాజీ హాస్టల్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ ను అవినీతి నుండి రక్షించడానికి దొంగ బిల్లులు సిద్ధం చేయించి వాటిని అన్నింటిని మూట సంచుల రూపంలో హాస్టల్ ఆఫీస్ కార్యాలయంలో పొందుపరిచి దొంగ బిల్లులు అన్నిటిని టిక్కులు పెట్టుకుంటూ సవరించుకుంటూ సరిచేసుకుంటూ ఆచార్య వెంకటరామ్ రెడ్డి తో పాటు ఇస్తారి ఇరువురు కలిసి ఏకపక్ష విచారణ కొనసాగిస్తూ అవినీతి లెక్కలనన్నిటిని సరి చేయడం కోసం ఎంతలా కృషి చేస్తున్నారో విశ్వవిద్యాలయ సమాజం మొత్తం గమనిస్తుంది. దొంగ బిల్లులపై దర్జాగా సూపరిండెంట్ మొదలుకొని మిగతా అధికారులందరూ సంతకాలు చేస్తూ 10 నెలల బిల్లులను ఆడిట్ అనుమతుల కొరకు సిద్ధపరుస్తున్న విధానం సైబర్ నేరగాల్లను తలపించేలా ఉందని విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఎత్తిపొడుస్తున్నాయి. గతంలో ఆచార్య వెంకటరామ్ రెడ్డి,ఆచార్య మనోహర్,హాస్టల్స్ డైరెక్టర్స్ గా పని చేసినట్లు తెలుస్తున్నప్పటికీ వాళ్ల హాయంలో కూడా రూల్స్ కు విరుద్ధంగా హాస్టల్స్ సొమ్ము ఖర్చు చేయబడిందని దానితోపాటు సుమారు ఐదున్నర సంవత్సరాలుగా హాస్టల్స్ డైరెక్టర్గా పనిచేసిన ఇస్తారి హాస్టల్ సొమ్మును ఇష్టారాజ్యంగా దోచుకున్నాడని మిగతా డైరెక్టర్ల హాస్టల్ పరిపాలనలో జరిగిన లోపాలన్నీ బయటకు వస్తున్నాయని అవన్నీ వెలుగులోనికి రాకుండా ఉండడం కోసం మాజీ హాస్టల్ డైరెక్టర్ ఎల్పీ రాజకుమార్ ను ఎటుచేసైనా కాపాడడానికి విచారణ ముసుగులో దొంగ లెక్కల నన్నింటిని సవరిస్తూ సరిచేస్తూ విచారణ కొనసాగిస్తున్నారని విద్యార్థి సంఘాలు ఇప్పటికే ఎన్నోసార్లు నిందలు వేస్తునేవున్నాయి. ఏకంగా పాత తేదీలతో హాస్టల్స్ ఆర్డర్స్ ను తయారు చేస్తూ కాలం చెల్లుబాటైనా టెండర్లను క్రమక్రమంగా కొనసాగించి ఎలాంటి ఆధారాలు లేకుండా పర్చేస్ కమిటీ అప్రూవల్ లేకుండా హాస్టల్స్ నడిపిన మాజీ డైరెక్టర్ గా ఎల్.పి రాజకుమార్ రికార్డు స్థాయిలో అవినీతిని కొనసాగించడమే కాకుండా కాలం చెల్లుబాటైన తర్వాత దొంగ బిల్లులు తెచ్చి వాటిని కమిటీకి అందుబాటులోనికి తెచ్చి వాటిని విచారించాలని ప్రయత్నం చేస్తుండడం దానికి అకుట్ అధ్యక్షుడు,ఆచార్య వెంకటరామ్ రెడ్డి,మరో మాజీ హాస్టల్స్ కలెక్టరైన అవినీతిపరుడు ఇస్తారిని అడ్డం పెట్టుకొని ఉన్నత అధికారులను మభ్యపెట్టుకుంటూ బోల్తా కొట్టిస్తూ కమిటీ విచారణను ఏకపక్షంగా కొనసాగించే విధంగా యూనివర్సిటీ సభ్య సమాజాన్ని తప్పు పట్టిస్తున్న విధానం విద్యార్థి సంఘాలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నాయి. ప్రస్తుతానికి విచారించబడుతున్న బిల్లులు రూపకల్పన ఏ విధంగా జరిగింది అట్టి దొంగ బిల్లులను ఏ విధంగా సిద్ధపరిచారో జీఎస్టీ సంబంధించిన బిల్లులన్నీ ఐటీ రూపంలో కట్ చేయబడిన సొమ్మును మినహాయిస్తూ చూపిస్తున్న బిల్లులన్నీ తెల్ల మనీ రూపంలో ఖర్చు చేయబడినదని విశ్వసిస్తున్న కమిటీ అధికారులు ఇస్తారి చే విచారణ చేయిస్తున్నప్పుడు ప్రతి బిల్లులోని జీఎస్టీ సొమ్ము ఎవరి ఖాతాలోనికి చేరవేయబడిందో అన్ని షాపుల యజమానులకు నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాల్సిన అవసరం ఉంటుండగా అధికారులే దొంగ బిల్లులపై సంతకాలు చేస్తుండడం సిగ్గు కరంగా ఉంది. మరోవైపు అయా టెండర్దారులచే సమర్పించబడిన బిల్లులన్నీ జీఎస్టీ బిల్లుల రూపంలో మొదట విశ్వవిద్యాలయం హాస్టల్స్ కార్యాలయం చెల్లించిన సొమ్ముకుగాను జీఎస్టీ కట్ చేసి బిల్లులు చెల్లించాల్సి ఉంటుండగా కొనబడినటువంటి వస్తువు జిఎస్టి రూపంలో కొనబడినదా నార్మల్గా కొనబడినదా ఎక్కడ పొంతన లేని దొంగ బిల్లులను సిద్ధపరిచారని ఆడిట్ అధికారులు ఇప్పటికీ పసిగట్టలేకపోతున్నారు. జీఎస్టీ రూపంలో సమర్పించని బిల్లులను అన్నిటిని ఆడిట్ కార్యాలయపు అధికారులచే సవరించుకొని హాస్టల్ లో అవినీతి జరగలేదని ఎల్ పి. రాజకుమార్ ఏలాంటి అవినీతికి పాల్పడలేదని నిరూపించే ప్రయత్నంలో భాగంగా ఇప్పటివరకు హాస్టల్స్ సీసీ కెమెరాలను అవినీతిపరులు నడిపిస్తుండడం ఎంతటి దుర్మార్గమో విద్యార్థి సంఘాలు పలుమార్లు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం విచారించ బడుతున్న బిల్స్ అన్ని స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఇస్తారి తన కార్యాలయపు లేక ఆధారంగా ప్రతి బిల్ నెంబర్ ను జతపరుస్తూ అట్టి బిల్లుల విచారణకు తనదే పూర్తి బాధ్యత అని లిఖితపూర్వకమైన పూచికత్తుతో పాటు శ్వేత పత్రం విడుదల చేస్తూ ఆడిట్ అధికారులకు జీఎస్టీ సొమ్మును స్వీకరించిన బ్యాంక్ అధికారులకు, కేయూ అధికారులకు ముఖ్యంగా విచారణ కమిటీ చైర్మన్ ప్రిన్సిపాల్ కార్యాలయానికి సమర్పించి కమిటీ సభ్యునిగా తన బాధ్యతను నెరవేర్చాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా అకుట్ అధ్యక్షుడు ఆచార్య వెంకట్రామ్ రెడ్డి ప్రస్తుత విచారణ కమిటీ సభ్యుడిగా విచారిస్తున్న బిల్స్ అన్నిటిని తన అకుట్ లేఖపై సొంత పూచికత్తు సమర్పిస్తూ బిల్లులన్నిటికీ తనదే బాధ్యత అంటూ బిల్స్ విచారణలో ఏలాంటి అవినీతి జరగలేదని నిర్ధారించి ప్రతి బిల్లును నెంబర్స్ తో సహా క్రోడీకరిస్తూ అకుట్ అధ్యక్షునిగా బహిరంగ ప్రకటన చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మాజీ హాస్టల్స్ డైరెక్టర్ ఎల్ పి రాజకుమార్,కమిటీ విచారణ కొనసాగిస్తున్న బిల్స్ అన్ని ఉన్నతాధికారుల అనుమతులతోనే కొనుగోలు చేయబడినాయని టెండర్స్ రూపంలో ఎల్ వన్ చెందిన టెండర్ యాజమాన్యాల వద్ద మాత్రమే హాస్టల్ సామగ్రి కొనుగోలు చేశామని ఉన్నతాధికారుల అనుమతులు ఇన్ వర్డ్ అవుట్ వార్డు నెంబర్లతో పాటు పర్చేస్ కమిటీ సభ్యుల సంతకాలు పక్కాగా ఉన్నాయని వాటన్నిటికి తనే బాధ్యుడిని అంటూ లిఖితపూర్వకమైన రేఖను రాసి కమిటీ చైర్మన్ కు సమర్పించాలని విద్యార్థి డిమాండ్ చేస్తున్నాయి. ఫార్మసీ ఆచార్యుడు ఆచార్య ప్రసాద్ విచారణకు హాజరైనప్పుడు విచారణ కమిటీ సభ్యులు మాజీ హాస్టల్ డైరెక్టర్ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా అప్పుడు లేని ఆధారాలు అప్పుడు లేని అధికారుల అనుమతులు ఇప్పుడు ఎలా లభించాయో పాత కమిటీ విచారించిన స్టేట్మెంట్ నివేదికను ప్రస్తుత కమిటీ సభ్యులు ముందేసుకుని విచారిస్తున్న లెక్కలు అన్నిటిని పత్రికా రూపంలో ప్రకటన చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే అవినీతికి పాల్పడిన అధికారులే మరో అవినీతిపరున్ని కాపాడుతూ కేయూ ఉన్నతాధికారులకు సంబంధం లేకుండా హాస్టల్ అవినీతిని మూసి పారేసే విధంగా ప్రయత్నం చేస్తుండడం దానికి కర్త కర్మ క్రియ రూపంలో ఇటు ఇస్తారి అటు వెంకట్రామ్ రెడ్డి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుండడం కొస్సెల్లని విచారణ కమిటీ దొంగ లెక్కలను ముందేసుకుని అవినీతి బిల్లులను ఆదర్శవంతం చేయడం కోసం తెగ కుస్తీ పోటీ పడుతున్నారని కమిటీ విచారణ విధానం విశ్వవిద్యాలయ సమాజానికి తెలియజేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనైనా కమిటీ నుండి ఇస్తారి పేరు తొలగించకుండా పరిపాలన భవనాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్న వెంకట్రామ్ రెడ్డి అరాచకం నశించబడకపోతే ఇస్తారి లాంటి అసాంఘిక అవినీతి పరుడు విశ్వవిద్యాలయ అధికారుల కండ్లుగప్పి కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అవినీతిమయం చేయడం కోసం తీవ్రంగా కృషి చేస్తూనే ఉంటాడన్నది అన్ని విద్యార్థి సంఘాలు బలంగా నమ్ముతున్నారు. అవినీతి లెక్కలను కక్కిస్తూ కేయూ ఉన్నతాధికారులు నిజాయితీని చాటుకుంటారా ఒక్కరిద్దరు అవినీతి కమిటీ సభ్యుల విచారణ ప్రోద్బలాన్ని బలపరుస్తారా వేచి చూడాలి.

# గోవుల రక్షణ పేరుతో చట్టాలను అతిక్రమించొద్దు





**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరిక**

**వరంగల్, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

గోవుల అక్రమ రవాణాను అరికట్టే క్రమంలో చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ గో రక్షణ కమిటీ సభ్యులకు స్పష్టంగా సూచించారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గో రక్షణ కమిటీలు, పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ విషయాలను వివరించారు. ఈ సమావేశంలో ముందుగా గోవుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గో రక్షణ సమితి సభ్యుల అభిప్రాయాలను కమిషనర్ తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆయన, వరంగల్ కమిషనరేట్ పరిధిలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇప్పటికే పలు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, రాత్రింబవళ్లు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించి పర్యవేక్షణను బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. గోవుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం లభించినప్పుడు గో రక్షణ కమిటీ సభ్యులు తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, కానీ స్వయంగా వాహనాలను అడ్డుకోవడం లేదా వెంబడించడం చేయకూడదని హెచ్చరించారు. ఈ విధంగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని, అలాగే నిందితులు దాడులకు దిగే ప్రమాదం కూడా ఉందని చెప్పారు. ఇలాంటి ఘటనలు శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వాహనాలను వేగంగా వెంబడించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని, గో రక్షణ పేరుతో జరిగే ఇలాంటి చర్యలు సభ్యుల ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చని కమిషనర్ వివరించారు. అందువల్ల చట్టపరమైన మార్గంలోనే ముందుకు సాగాలని, అక్రమ రవాణాను అరికట్టడం పూర్తిగా పోలీసుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఇకపై గో రక్షణ కమిటీ సభ్యులు తమ ఫోన్ నంబర్లను స్థానిక పోలీస్ స్టేషన్లతో పంచుకోవాలని సూచించారు. దీని ద్వారా నకిలీ సమాచారం, ఫేక్ కాల్స్‌ను గుర్తించడం సులభమవుతుందని, నిజమైన సమాచారంపై తక్షణ చర్యలు తీసుకుని గోవులను రక్షించే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. మూగ జీవాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి ఒత్తిళ్లకు లోబడకుండా నిందితులను కట్టడి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ప్రజలు, గో రక్షణ సంస్థలు పోలీసులతో సమన్వయంగా పనిచేస్తే ఈ సమస్యను సమర్థంగా నియంత్రించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపీఎస్ మనిషా నేహ్రా, ఏసీపీలు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భీమ్ శర్మ, సతీష్ బాబు, రవీందర్ రెడ్డి, పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు. అలాగే గో రక్షణ సమితులు, బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు.

# లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాల పంపిణీ







**సమన్వయంతో లక్ష్య సాధనకు బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం**

**హన్మకొండ, 5 మే 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో అభివృద్ధి వేగాన్ని పెంచేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాల పంపిణీ కీలకమని, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు అందించాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. లబ్ధిదారులు బ్యాంకుల వద్ద తిరుగుతూ ఆలస్యం ఎదుర్కొనే పరిస్థితి లేకుండా పారదర్శకంగా, వేగంగా రుణాలు మంజూరు చేయాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డి.ఎల్.ఆర్.సి), జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 2025--2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణాల ప్రగతిపై విస్తృతంగా చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ఈ ఆర్థిక సంవత్సరానికి ?15,484.29 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు ?13,733.74 కోట్ల మేర రుణాలు మంజూరైనట్లు తెలిపారు. లక్ష్య సాధనలో మంచి పురోగతి ఉన్నప్పటికీ, ఇంకా మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి బ్యాంకర్లు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పంట రుణాలను పెంచాలని అన్నారు. ఇక రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకుల పాత్ర కీలకమని పేర్కొంటూ, పునరుత్పాదక సౌర శక్తి (రెన్యువబుల్ సోలార్ ఎనర్జీ), ప్రధాన్ మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ వంటి పథకాల కింద రుణాల పంపిణీ విస్తరించాలని సూచించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారతకు బ్యాంకింగ్ వ్యవస్థ తోడ్పడాలని పేర్కొంటూ, మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్.హెచ్.జిస్) రుణాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లాలో మహిళా సంఘాలకు అత్యధిక రుణాలు అందించడంలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం గర్వకారణమని, దీనికి కృషి చేసిన డీఆర్‌డీఏ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశం అనంతరం మహిళా సంఘాలకు రుణాల పంపిణీలో విశేషంగా సేవలందించిన ఏపీఎంలు, సీసీలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. అలాగే నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2026--27ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, యూబీఐ డీజీఎం కమలాకర్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జన్ను మహేందర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్, జిల్లాలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి పరిరక్షణే లక్ష్యం

**'బాలమంగళం' శిబిరం ప్రారంభం**





**హన్మకొండ, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే మంచి పౌరులను తయారు చేయడమే "బాలమంగళం" వేసవి శిబిరం ప్రధాన లక్ష్యమని కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ డిప్యూటీ రిజిస్ట్రార్, మాధవ స్మారక సమితి అధ్యక్షుడు డాక్టర్ కోదాటి సుధాకర్ రావు తెలిపారు. మాధవ స్మారక సమితి వరంగల్ శాఖ మరియు కుటుంబ ప్రభోధన్ వరంగల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి బాలబాలికల శిక్షణా శిబిరం "బాలమంగళం" మంగళవారం ఉదయం హనుమకొండ కాకాజీ కాలనీలోని శ్రీ వివేకానంద యోగ కేంద్రంలో ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ కోదాటి సుధాకర్ రావు దీప ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ స్మారక సమితి ప్రధాన కార్యదర్శి దాస్యం రామానుజం అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ, కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా మన పూర్వీకులు అందించిన విలువలు, సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాలబాలికలలో క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, దేశభక్తి, దైవభక్తి వంటి విలువలను పెంపొందించడంలో ఈ శిబిరం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ శిబిరంలో కథలు, శ్లోకాలు, సంస్కృత భాష, యోగ, ఆసనాలు, ఆటలు, పాటలు వంటి పలు అంశాల ద్వారా పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఆధునిక కాలంలో పిల్లలు సెల్‌ఫోన్లు, టీవీలకు పరిమితమవుతున్న నేపథ్యంలో, అలాంటి అలవాట్ల నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన జీవన విధానానికి అలవాటు చేయడంలో ఈ శిబిరం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ ప్రభోధన్ వరంగల్ విభాగ సంయోజక్ ఆర్. లక్ష్మణ్ సుధాకర్, సంస్కృత పండితులు ప్యాట శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ భవాని నగర్ కార్యవాహ వి.వి.ఆర్ ఆచార్య, బాలబాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పశువుల రవాణాపై భారీ దాడి

**89 గోవులు రక్షణ, నలుగురు అరెస్ట్**
**కేయూ ఇన్స్పెక్టర్ రవికుమార్**




**భీమారం, 05 మే 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న ముఠాపై కాకతీయ యూనివర్సిటీ పోలీసులు సమన్వయంతో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో భారీ విజయం సాధించారు. ఈ దాడిలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, సుమారు రూ.20 లక్షల విలువ గల 89 గోవులను రక్షించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. పోలీసులు అందిన గోప్య సమాచారాన్ని ఆధారంగా తీసుకుని అనుమానాస్పద వాహనాలపై నిఘా పెంచి, ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అడ్డుకుని తనిఖీ చేయగా విషయం బయటపడింది. అక్కడికక్కడే నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడు పోలీసులను చూసి పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. దాడిలో స్వాధీనం చేసుకున్న 89 గోవులను ధర్మసాగర్ గోశాలకు తరలించి సంరక్షణ చర్యలు చేపట్టారు. పశువులకు తగిన ఆహారం, వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా నిందితుల నుండి ఒక బ్రెజ్జా కారు, ఒక ఇన్నోవా కారు, అలాగే పశువుల రవాణాకు ఉపయోగించిన లారీని పోలీసులు సీజ్ చేశారు. ఈ వాహనాలు అక్రమ రవాణాకు వినియోగించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అక్రమ పశువుల రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే సమాచారం అందించాలని సూచించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ గతంలో ఓట్ చోరీ చేసే గెలిచారా?: తెలంగాణ బీజేపీ చీఫ్ ప్రశ్న

**ఈ నెల 10న రాష్ట్రానికి వచ్చే మోదీకి స్వాగతం పలకాలన్న బీజేపీ చీఫ్**
**ఓట్ చోరీ జరిగిందని మమతా బెనర్జీ అంటే, రాహుల్ సమర్థించడం విడ్డూరమని వ్యాఖ్య**
**ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పు సమర్థవంతమైనదన్న రామచందర్ రావు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మమతా బెనర్జీ, రాహుల్ గాంధీలు గతంలో ఓట్ చోరీ చేసే ఎన్నికల్లో గెలిచారా? అని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. ఈరోజు హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, యావత్ ప్రపంచం ఆర్థికమాంద్యంలో కొట్టుమిట్టాడుతుంటే మోదీ ఆధ్వర్యంలో భారతదేశం ప్రగతి పథంపై పరుగులు పెడుతోందని అన్నారు. ఈ నెల 10వ తేదీన రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీకి ప్రజలు ఘన స్వాగతం పలకాలని కోరారు. బెంగాల్‌లో 100 సీట్లలో ఓటు చోరీ జరిగిందని మమతా బెనర్జీ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వీళ్లకు ఓటు చోరీ అలవాటు కాబట్టే అప్పుడు గెలిచారని చురక అంటించారు. ఎన్నికల్లో ఓడిపోతే ప్రజల తీర్పును అంగీకరించాలని, కానీ ప్రజలను అవమానపరిచే మాటలు సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు సర్వశక్తిమంతమైనదని అన్నారు. ప్రజాతీర్పును మమతా బెనర్జీ అవమానిస్తుంటే కాంగ్రెస్ మద్దతు తెలపడం విడ్డూరమని మండిపడ్డారు. మూడుసార్లు మమతా బెనర్జీ గెలిచినప్పుడు తాము ఏమీ అనలేదని, ప్రజాతీర్పును గౌరవించామని అన్నారు. కానీ వాళ్లు ఓడిపోతే మాత్రం ఈవీఎంలను తప్పుబడుతున్నారని మండిపడ్డారు. ఈసీఐని, దేశాన్ని నిందించడం ఏమిటని రామచందర్ రావు ప్రశ్నించారు.

## రూ.30 వేల నుంచి రూ.20 వేలకే 'డీల్'

**లంచం తీసుకుంటూ రంగారెడ్డి పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి చిక్కాడు**



**హైద్రాబాద్, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లాలో అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఒకరు భూపరమైన పనులు, అవసరమైన సర్టిఫికేట్లు మంజూరు చేయడానికి లంచం డిమాండ్ చేసి, చివరకు ఏసీబీ అధికారుల చేతిలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే, బాధితుడి వద్ద నుంచి మొదట రూ.30,000 లంచం కోరిన కార్యదర్శి, తర్వాత చర్చల అనంతరం రూ.20,000కు ఒప్పుకున్నట్లు సమాచారం. బాధితుడు దీనిపై తెలంగాణ ఆంటీ కరప్షన్ బ్యూరో అధికారులను సంప్రదించగా, వారు పక్కా ప్రణాళికతో ఉచ్చుపట్టి నిందితుడిని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు ముందస్తుగా ఏర్పాట్లు చేసి, బాధితుడి ద్వారా లంచం ఇప్పించే సమయంలో కార్యదర్శిని ప్రత్యక్షంగా పట్టుకుని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని విచారించి, కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. ఈ ఘటనతో రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి మరోసారి బయటపడింది. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులే ఇలా లంచాలకు పాల్పడడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ అధికారులు ప్రజలకు పిలుపునిస్తూ, ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హైడ్రా కమిషనర్ మూడు గంటల్లోనే మాట మార్చారు: దాసోజు శ్రవణ్

**రాఘవ కన్ స్ట్రక్షన్ క్రషర్లు కూల్చివేసినట్లు హైడ్రా ప్రకటించిందన్న బీఆర్ఎస్ నేత**
**ఆ తర్వాత మూడు గంటల్లోనే మాట మార్చారని ఆరోపణ**
**కూల్చిన క్రషర్లు తిరుమల కంపెనీవని ప్రకటించారని ఆగ్రహం**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

అక్రమ మైనింగ్ క్రషర్లకు సంబంధించి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూడు గంటల్లోనే మాటమార్చాడని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉదయం తొమ్మిది గంటలకు కొత్వాల్‌గూడలో రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు చెందిన అక్రమ మైనింగ్ క్రషర్లు కూల్చివేశామని హైడ్రా ప్రకటన విడుదల చేసిందని గుర్తు చేశారు. కానీ మళ్లీ 12 గంటలకు అవి తిరుమల కంపెనీకి చెందినవని తెలిపిందని అన్నారు. ఈ మూడు గంటల్లో హైడ్రా కమిషనర్‌ను ఎవరు బెదిరించారని ప్రశ్నించారు. ఎవరికి భయపడి ప్రకటనలో మార్పు చేసి విడుదల చేశారో చెప్పాలని అన్నారు. కూల్చివేసిన క్రషర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిదని బీఆర్ఎస్ వాళ్లు ఆధారాలతో బయటపెట్టారని అన్నారు. అలాంటప్పుడు అది మంత్రిది కాదని చెప్పడానికి రంగనాథ్ ఎంతకు అమ్ముడు పోయారో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉదయం తొమ్మిది గంటలకు కొత్వాల్‌గూడలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన అక్రమ మైనింగ్ క్రషర్లు కూల్చివేశామని హైడ్రా ప్రకటన విడుదల చేసిందని గుర్తు చేశారు. హైడ్రా అక్రమ క్రషర్లపై చర్యలు తీసుకోవడాన్ని తాము సమర్థిస్తున్నామని అన్నారు. కానీ దానిలో ఏదో కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కొందరు మంత్రులు రియల్ ఎస్టేట్ ముసుగులో దందాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ప్రజల ఆస్తులు, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నట్లు తాము ఫిబ్రవరిలో బయటపెట్టామని అన్నారు. మంత్రి పదవిలో కూర్చుని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిల్లర వేషాలు వేస్తున్నారని విమర్శించారు. ఆయన ఇన్నేళ్లుగా రూ.500 కోట్ల విలువైన మైనింగ్ సంపదను తరలించారని, దానిని తిరిగి ఎలా రాబడుతారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

## ములుగు జిల్లాలో జనగణనకు శ్రీకారం

**స్వీయ నమోదు ప్రక్రియను ప్రారంభించిన అదనపు కలెక్టర్ మహేందర్**



**ములుగు, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జనగణన స్వీయ నమోదు (సెల్ఫ్ ఏనుమేరేషన్) కార్యక్రమానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జ. ఎ. మీుష్ట్రవఅ౦వతీ మంగళవారం రోజున స్వయంగా ఆన్‌లైన్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమంలో భాగంగా, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆయన ముందుగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వయంగా తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కోసం https://se.census.gov.in వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. అనంతరం జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వంటి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. అదనంగా, మే 10 వరకు స్వీయ గణన కొనసాగుతుందని, మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. స్వీయ గణన చేసిన వారు తమకు లభించిన ఐడి నంబర్‌ను ఎన్యూమరేటర్లకు తెలియజేయాలని సూచించారు. ఆ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని అన్నారు. జిల్లా ప్రజలందరూ జనగణన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ప్రకాశ్, ఎస్ఓ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వైద్య సేవలు పేదలకందాలి







**సాంఘిక సేవలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించాలి**
**ప్రభుత్వ వైద్యమే కాదు ప్రైవేట్ వైద్యం కూడా పేదలకుదక్కాలి**
**నెలలో ఒక్కరోజైనా ఉచిత వైద్యం నిర్వహించాలి**
**ప్రతి కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద సమాజ సేవకు ముందుకు రావాలి - డాక్టర్ అనితా రెడ్డి**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ ఆధ్వర్యంలో లార్డ్ వృద్ధాశ్రమం, షెల్టర్ హోమ్ ఫర్ షెల్టర్ లెస్ పలివెల్పుల రోడ్డు భీమారం హన్మకొండలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా వృద్ధులకు , అనాథలకు ఉచిత వైద్య సేవలు అందించ బడింది వైద్య శిబిరంలో భాగంగా వృద్ధులకు ఉచితంగా బీపీ, ఈసీజి, షుగర్, గుండె సంబంధిత పరీక్షలు, కీళ్ల నొప్పుల పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో ఉపయోగించుకునే ఉచిత ఓపీ కూపన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అనితా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ హనుమకొండ , గారు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందిం చారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్పొరేట్ సంస్థలు ( సి, ఎస్. ఆర్) కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద పేద ప్రజలకు, సమాజానికి ఉచిత సేవలు అందించాలని అన్నారు, అనాథ వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులు అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని డాక్టర్ అనితా రెడ్డి అభినందించారు,ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాలలు నెల రోజులలో ఒక్కసారైనా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ పేద ప్రజలకు అనాధలకు వృద్ధులకు వికలాంగులకు ఉచితంగా వైద్య సేవలు చేయాలని కోరారు. పల్లెటూరు ప్రాంతాలకు కార్పొరేట్ ఉచిత వైద్య సేవలు అందించబడాలని అదేవిధంగా ప్రాణాంతక వ్యాధుల నుండి పేద ప్రజలను కాపాడడానికి వైద్య నిపుణులు బాధ్యతగా తీసుకోవాలని తెలియజేశారు. పేదలకు చేయూతనిస్తున్న ఉచిత వైద్యంలో దాగి ఉన్న గొప్పతనాన్ని వైద్యశాల యాజమాన్యాలు గొప్పతనంగా తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆశ్రమాలలో ఉంటున్న పేదవాళ్లకు ఎప్పటికప్పుడు నిత్యవసరాలతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ప్రముఖ వైద్యులతో పాటు యువత, బాధ్యత కలిగిన వ్యక్తులు చేయూతనివ్వాలని కోరారు. ఈ శిబిరంలో డాక్టర్ రత్న కార్తీక్ రెడ్డి ,కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్, వైద్య బృందం పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి. వారి సేవలు అందించారు. మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ వైద్యులు మాట్లాడుతూ వృద్ధులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వృద్ధులకు చేరువగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం, సిబ్బంది, లార్డ్ వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు నాగరాని నరేష్,మమత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అడ్వెంచర్ క్యాంప్‌కు హనుమకొండ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్లు ఎంపిక





**హన్మకొండ, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.సి.సి క్యాడెట్లు కే. నవదీప్, సీహెచ్. కావ్య జాతీయ స్థాయి "నేషనల్ అడ్వెంచర్ క్యాంప్"కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన ఈ క్యాడెట్లు ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉత్తర్కాశి జిల్లాలోని నెహ్రూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్లో నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎన్.సి.సి విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, దేశభక్తి వంటి విలువలను పెంపొందించే గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎన్.సి.సి ద్వారా యువతకు సైనిక రంగంలో ఉన్నత అవకాశాలు లభిస్తున్నాయని, ముఖ్యంగా అగ్నివీర్ పథకం ద్వారా భారత సైన్యంలో నేరుగా ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని, అలాగే నేవీ, ఎయిర్ ఫోర్స్‌లలో కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జాతీయ స్థాయి క్యాంప్‌కు ఎంపికైన ఈ క్యాడెట్లు కళాశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారని పేర్కొంటూ, ఎన్.సి.సి ఆఫీసర్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ రజనీలత, ప్రొఫెసర్ రాజశేఖర్, ఐక్యూఎసి కోఆర్డినేటర్ శ్రీనాథ్, స్టాఫ్ సెక్రటరీ రవి మరియు అధ్యాపకులు చిన్న, అనిల్, శశికాంత్ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల తరపున వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అక్రెడిటేషన్ కమిటీలపై హైకోర్టు మెట్లెక్కిన టీడబ్ల్యూజేఎఫ్

**జీవో 229 రద్దు కోరుతూ మరో పిటిషన్**
**కమిటీల ఏర్పాటుపై వివాదం**

**హైద్రాబాద్, 05 మే 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటుపై వివాదం నెలకొంది. మీడియా అక్రెడిటేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల నిర్ణయాలను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మంగళవారం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌లో రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ (ఎస్ఎంఏసీ), జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ల ఏర్పాటులో నిబంధనలు పాటించలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 ప్రకారం నాలుగు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఉండాల్సి ఉండగా, కేవలం మూడు సంఘాల ప్రతినిధులతోనే కమిటీలను ఏర్పాటు చేసి, టీడబ్ల్యూజేఎఫ్‌కు అవకాశం ఇవ్వకుండా ముందుకు వెళ్తున్నారని ఆరోపించారు. ఈ పిటిషన్‌లో ఐఅండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్, మీడియా అకాడమీ ఛైర్మన్‌తో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల డీపీఆర్వోలను ప్రతివాదులుగా చేర్చారు. ఇదే అంశంపై మరో కీలక పరిణామంగా, అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటుకు సంబంధించి జారీ చేసిన జీవో ఆర్టీ 229ను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుడు, ఏవీఎన్ టీవీ కరస్పాండెంట్ నంబి పర్వతాలు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జీవో 252 ప్రకారం నాలుగు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉండగా, జీవో 229 ద్వారా కేవలం మూడు సంఘాలకే అవకాశం ఇచ్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను కమిటీల్లో చేర్చకుండా నిర్ణయాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని వాదించారు. ఈ పిటిషన్‌లో కూడా ఐఅండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్, మీడియా అకాడమీ ఛైర్మన్, అన్ని జిల్లాల డీపీఆర్వోలను ప్రతివాదులుగా చేర్చారు. మొత్తంగా, మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విషయంలో ప్రభుత్వ విధానంపై జర్నలిస్టు సంఘాల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్నది రాష్ట్ర మీడియా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు: ఈటల రాజేందర్

**ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న ఈటల**
**బిల్లులు అందక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన**
**మమత అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని వ్యాఖ్య**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం ఆయన చేస్తున్న పనులకు ఏమాత్రం పొంతన లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గజ్వేల్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రయోజనాలు కల్పించడంలో, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. చివరికి న్యాయస్థానాలు జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థాయికి పరిస్థితి దిగజారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు అందక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీత్కరించుకునే స్థితికి చేరుకుందని ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, తమిళనాడులో స్టాలిన్ వంటి బలమైన నేతపై ఒక సామాన్యుడు గెలిచాడంటే అక్కడి ప్రభుత్వాలపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని విశ్లేషించారు. కుటుంబ రాజకీయాలు చేస్తూ, రాష్ట్రాన్ని తమ జాగీరుగా భావించే వారికి తమిళనాడు ఫలితాలు ఒక హెచ్చరిక అని పేర్కొన్నారు. అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనుకునే వారికి ఈ ఫలితాలు కనువిప్పు కావాలని... తెలంగాణ బాగుపడాలంటే బీజేపీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# కృషి, పట్టుదలతో ఉన్నత స్థానాలు సాధ్యం






**వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**
**స్టూడెంట్స్ ఎక్సలెన్స్, అచీవ్‌మెంట్స్ అవార్డ్స్ ఘనంగా నిర్వహణ**

**హన్మకొండ, 05 మే 2026(జై భీమ్ న్యూస్)**

కృషి, పట్టుదల, అంకితభావం ఉంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో విద్యార్థుల ప్రతిభను గౌరవిస్తూ స్టూడెంట్స్ ఎక్సలెన్స్, అచీవ్‌మెంట్స్ అవార్డు వేడుక"ను ఘనంగా నిర్వహించారు. కళాశాల సెమినార్ హాల్‌లో ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని విభాగాల టాపర్ విద్యార్థులను అభినందించిన ఆయన, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లు, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సెల్, అకాడెమిక్ ఎక్సలెన్స్ సెల్స్ వంటి విభాగాల ద్వారా కళాశాల నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా డా. కె. సుమలత, డా. చి. రాధిక, డా. వి. మహేందర్, డా. ఎం.డి. అసీం ఇక్బాల్, డా. ఎన్. సత్యశివ ప్రసాద్, సూపరింటెండెంట్ కె. ప్రభాకర్లను సన్మానించారు. సుమారు 150 మంది విద్యార్థులకు వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల విద్యార్థులు సాధించిన విజయాలు విశేషంగా నిలిచాయి. 350 మందికి పైగా విద్యార్థులు ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు. అదనంగా ఐఐటీ మద్రాస్, ఐబీఎం, డి.ఆర్.డి.ఓ, ఇస్రో వంటి ప్రముఖ సంస్థల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు పొందడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఎన్‌సీసీ విభాగంలో కూడా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఎయిర్ వింగ్ క్యాడెట్ బి. సాయి చందన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్థాయిలో బెస్ట్ క్యాడెట్ అవార్డు పొందడంతో పాటు ఏఐవీఎస్‌సీలో సిల్వర్ మెడల్ సాధించారు. ఎం. రోహన్ సిద్ధార్థ జాతీయ స్థాయి ఇంటర్ గ్రూప్ పోటీల్లో గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. ఆర్.బి. శంకర్ జాతీయ స్థాయి శిబిరంలో పాల్గొన్నారు. ఎన్‌సీసీ ఆర్మీ ఎస్యూఓ కె. ఆకాష్ వర్ధన్ గణతంత్ర దినోత్సవ శిబిరంలో పాల్గొనగా, చి. ప్రవాలిక తాల్ సైనిక్ క్యాంప్‌లో శిక్షణ పొందారు. ఎన్ఎస్ఎస్ విభాగంలో జి. శ్రీకర్ న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విశ్వవిద్యాలయాన్ని ప్రతినిధ్యం వహించారు. అలాగే జి. శివసాయి, ఎన్. స్రవ్య, ఏ. సాయి శావని తదితరులు హైదరాబాద్‌లో నిర్వహించిన 'బడ్జెట్ క్వెస్ట్'లో పాల్గొన్నారు. 'వికసిత భారత్ యూత్ పార్లమెంట్--2026' కార్యక్రమం నిర్వహణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

**ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా భారీగా ముస్లిం ఓట్లు తొలగించారన్న ఒవైసీ**
**బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న ఎంఐఎం అధినేత**
**ఓట్ల తొలగింపు వల్లే ప్రతిపక్షాలు ఓటమిపాలయ్యాయని వ్యాఖ్య**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు జరగడం వల్లే ప్రతిపక్షాలు ఓటమి పాలయ్యాయని ఆయన విశ్లేషించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో సుమారు 31 లక్షల మంది ముస్లిం ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని, ఇది మమతా బెనర్జీపై తీవ్ర ప్రభావం చూపిందని ఆరోపించారు. మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన భవానీపూర్ నియోజకవర్గంలో కూడా ఇదే తరహాలో ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో కూడా ఇదే వ్యూహం అమలు జరిగిందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొళత్తూరులో ఓడిపోవడానికి ఓటర్ల గల్లంతు కూడా ఒక కారణమని ఆయన విశ్లేషించారు. కేవలం కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియపై ప్రతిపక్షాలు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే ఎన్నికల ఫలితాలు తారుమారయ్యాయని, బీజేపీ విజయం వెనుక ఇటువంటి సాంకేతిక వ్యూహాలు ఉన్నాయని ఒవైసీ ఈ సందర్భంగా విమర్శించారు.

## బెంగాల్ లో ఎంఐఎంకు షాక్.. అన్ని స్థానాల్లో డిపాజిట్ల గల్లంతు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఎంఐఎం పార్టీకి బెంగాల్ ఓటర్లు కోలుకోలేని షాక్ ఇచ్చారు. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఈ పార్టీ పోటీ చేసిన 12 స్థానాల్లోనూ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. అమ్ జనతా ఉన్నాయున్ పార్టీ నేత హుమయూన్ కబీర్‌తో పొత్తు పెట్టుకుని, బీహార్ ఫార్ములాతో ముస్లిం ఓట్లను చీల్చాలని ఎంఐఎం ప్రయత్నించినప్పటికీ, అది బెంగాల్‌లో ఏమాత్రం పారలేదు. ముఖ్యంగా ఒక స్టింగ్ ఆపరేషన్‌లో హుమయూన్ కబీర్ దొరికిపోవడం ఎంఐఎం కొంపముంచింది. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకే తాము ముస్లిం ఓట్లను చీలుస్తున్నామని ఆయన ఆ ఆపరేషన్‌లో వ్యాఖ్యానించడం మైనారిటీ ఓటర్లలో తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. ఈ వివాదం తర్వాత ఎంఐఎం ఆ పార్టీతో తెగదెంపులు చేసుకున్నప్పటికీ, ఓటర్లు మాత్రం ఎంఐఎంను హుమాయున్ కబీర్ భాగస్వామిగానే పరిగణించి తిరస్కరించినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఫలితంగా, బెంగాల్ రాజకీయాల్లో తన ఉనికిని చాటుకోవాలనుకున్న ఎంఐఎం ఆశలు పూర్తిగా అడియాశలయ్యాయి.

# సంజూ శాంసన్ విధ్వంసం.. ఢిల్లీపై చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం

**ఢిల్లీ క్యాపిటల్స్‌పై 8 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం**

**విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగిన సంజూ శాంసన్ (87 నాటౌట్)**

**156 పరుగుల లక్ష్యాన్ని 17.3 ఓవర్లలోనే ఛేదించిన చెన్నై**

**మూడో వికెట్‌కు 114 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పిన శాంసన్, కార్తీక్ శర్మ**

**ఢిల్లీ జట్టులో పోరాడిన సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సంజూ శాంసన్ (87లి నాటౌట్; 52 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో, ఢిల్లీ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని చెన్నై 17.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. చెన్నై బౌలర్ల క్రమశిక్షణతో కూడిన బౌలింగ్ ముందు ఢిల్లీ టాపార్డర్ తడబడింది. అయితే, చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (38), సమీర్ రిజ్వీ (40 నాటౌట్) పోరాడటంతో ఢిల్లీ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకి ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (6), ఉర్విల్ పటేల్ (17) త్వరగా పెవిలియన్ చేరారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన సంజూ శాంసన్, కార్తీక్ శర్మ (41లి నాటౌట్; 31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు అజేయంగా 114 పరుగులు జోడించి జట్టుకు సునాయాస విజయాన్ని అందించారు. శాంసన్ తన మెరుపు బ్యాటింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు.



# ఢిల్లీని ఆదుకున్న రిజ్వీ, స్టబ్స్... సీఎస్కే ముందు ఓ మోస్తరు టార్గెట్

**చెన్నైతో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ**

**ఆదిలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ క్యాపిటల్స్**

**ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ ఆదుకోవడంతో మోస్తరు స్కోరు**

**చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్‌కు రెండు వికెట్లు**

**ఢిల్లీ 20 ఓవర్లలో 155/7.. చెన్నై లక్ష్యం 156 పరుగులు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. సొంత మైదానం అరుణ్ జైట్లీ స్టేడియంలో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. సమీర్ రిజ్వీ (40 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్ (38) కీలక ఇన్నింగ్స్‌లతో జట్టును ఆదుకున్నారు.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. పవర్ ప్లే ముగిసేసరికి ఓపెనర్లు పతుమ్ నిస్సంక (19), కేఎల్ రాహుల్ (12) పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ (13), నితీశ్ రాణా (15), కెప్టెన్ అక్షర్ పటేల్ (2) స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో ఢిల్లీ 69 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ దశలో క్రీజులోకి వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 65 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. స్టబ్స్ 31 బంతుల్లో 38 పరుగులు చేయగా, సమీర్ రిజ్వీ కేవలం 24 బంతుల్లో 4 సిక్సర్లతో అజేయంగా 40 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ రెండు వికెట్లతో రాణించగా, అకీల్ హోసేన్, ముఖేష్ చౌదరి, గుర్జప్‌నీత్ సింగ్, జేమీ ఓవర్‌టన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ 156 పరుగులు చేయాల్సి ఉంది.



## ఐపీఎల్ లో బుమ్రా ఘోర వైఫల్యాలకు కారణమేంటో చెప్పిన రవిశాస్త్రి!

**ఐపీఎల్ 2026లో బుమ్రా పేలవ ఫామ్‌పై రవిశాస్త్రి ఆందోళన**

**శారీరక శ్రమతో పాటు మానసిక అలసటే కారణమని వెల్లడి**

**బుమ్రాకు విశ్రాంతినివ్వాలని ముంబై ఇండియన్స్‌కు సూచన**

**ఈ సీజన్‌లో 10 మ్యాచ్‌ల్లో బుమ్రా తీసింది కేవలం 3 వికెట్లే**

**భవిష్యత్తులో కీలక టోర్నీలు ఉన్నాయని గుర్తుచేసిన శాస్త్రి**



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐపీఎల్ 2026లో పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడటంపై భారత మాజీ కోచ్ రవిశాస్త్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. బుమ్రా ప్రదర్శన క్షీణించడానికి శారీరక శ్రమతో పాటు మానసిక అలసట కూడా ప్రధాన కారణమని అభిప్రాయపడ్డాడు. రానున్న అంతర్జాతీయ షెడ్యూల్ దృష్ట్యా ముంబై ఇండియన్స్ జట్టులో బుమ్రా పనిభారాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని సూచించాడు.జియోహాట్‌స్టార్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో శాస్త్రి మాట్లాడుతూ, “గత 12 నెలలుగా భారత జట్టుతో బుమ్రాకు విపరీతమైన పనిభారం ఉంది. అతని ఇబ్బందులు శారీరకమైనవి మాత్రమే కాదు, మానసిక అలసట కూడా ఒక పెద్ద కారణం. ముంబై ఇండియన్స్ అతడిని జాగ్రత్తగా చూసుకోవాలి. రాబోయే రెండేళ్లలో వరుసగా టెస్ట్ సిరీస్‌లు, 50 ఓవర్ల ప్రపంచ కప్ ఉన్నాయి. కాబట్టి అతని ఫిట్‌నెస్, వర్క్ లోడ్ మెయింటెనెన్స్ జాగ్రత్తగా నిర్వహించాలి” అని స్పష్టం చేశాడు.ఈ సీజన్‌లో బుమ్రా గణాంకాలు చూస్తే శాస్త్రి ఆందోళనలో అర్థం కనిపిస్తుంది. ప్రపంచంలోని అత్యంత నమ్మకమైన బౌలర్లలో ఒకడైన బుమ్రా, ఈ ఐపీఎల్‌లో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి కేవలం 3 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ఒక దశలో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. పొదుపుగా బౌలింగ్ చేస్తున్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం విఫలమవుతున్నాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వికెట్ తీసి ఫామ్‌లోకి వస్తున్నాడనిపించినా, ఆ తర్వాత మళ్లీ తేలిపోయాడు.టెస్టులు, వన్డేలు, టీ20లు ఇలా మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు బుమ్రా చాలా కీలకం. ఈ నేపథ్యంలో కీలక టోర్నీలకు ముందు అతనిని కాపాడుకోవడం జట్టుకు ఎంతో అవసరమని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## తప్పక గెలవాల్సిన మ్యాచ్... సీఎస్కేతో పోరులో టాస్ నెగ్గిన ఢిల్లీ క్యాపిటల్స్

**చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్**

**తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్న కెప్టెన్ అక్షర్ పటేల్**

**గాయం నుంచి కోలుకుని జట్టులోకి తిరిగి వచ్చిన పేసర్ లుంగి ఎంగిడి**

**ప్లేఆఫ్స్ అవకాశాల కోసం ఇరు జట్లకు ఈ మ్యాచ్ అత్యంత కీలకం**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతోంది. అరుణ్ జైట్లీ స్టేడియంలో మంగళవారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న స్టార్ పేసర్ లుంగి ఎంగిడి ఈ మ్యాచ్‌తో తిరిగి జట్టులోకి వచ్చాడు.టాస్ గెలిచిన అనంతరం అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. “పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ నెమ్మదించే అవకాశం ఉంది, కాబట్టి ఆ ప్రయోజనాన్ని మా బౌలర్లకు ఇవ్వాలనుకుంటున్నాం. టోర్నీలో ఇది మాకు చాలా ముఖ్యమైన మ్యాచ్. అయితే పాయింట్ల గురించి ఎక్కువగా ఆలోచించి ఒత్తిడి పెంచుకోదల్చుకోలేదు. మెరుగైన క్రికెట్ ఆడటంపైనే దృష్టి పెట్టాం” అని వివరించాడు. గత నెల పంజాబ్‌తో మ్యాచ్‌లో తలకు గాయపడిన ఎంగిడి, పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో కైల్ జేమీసన్ స్థానంలో తుది జట్టులోకి వచ్చాడని అక్షర్ తెలిపాడు. మరోవైపు, తాము కూడా టాస్ గెలిస్తే ముందుగా బౌలింగ్ చేయాలనే అనుకున్నామని చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ చెప్పాడు. పేస్ ఆల్‌రౌండర్ రామకృష్ణ ఘోష్ గాయంతో టోర్నీకి దూరం కావడంతో, అతని స్థానంలో అకీల్ హోసేన్, గుర్జప్‌నీత్ సింగ్‌లను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపాడు. గత కొన్ని మ్యాచ్‌లుగా తమ జట్టు ప్రదర్శన మెరుగైందని, అదే ఊపును కొనసాగించాలని ఆశిస్తున్నట్లు రుతురాజ్ పేర్కొన్నాడు.

తుది జట్లు:

చెన్నై సూపర్ కింగ్స్: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఉర్విల్ పటేల్, కార్తీక్ శర్మ, డివాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, అకీల్ హోసేన్, నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, ముఖేష్ చౌదరి, గుర్జప్‌నీత్ సింగ్.ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: శివమ్ దూబే, ప్రశాంత్ వీర్, మాట్ షార్ట్, ఆకాశ్ మధ్వల్, సర్ఫరాజ్ ఖాన్.ఢిల్లీ క్యాపిటల్స్: కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), పతుమ్ నిస్సంక, కరుణ్ నాయర్, ట్రిస్టన్ స్టబ్స్, నితీశ్ రాణా, అక్షర్ పటేల్ (కెప్టెన్), అశుతోష్ శర్మ, లుంగి ఎంగిడి, మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, టి.నటరాజన్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: విప్రజ్ నిగమ్, సమీర్ రిజ్వీ, అభిషేక్ పోరెల్, అకిబ్ నబీ దార్, డేవిడ్ మిల్లర్.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ‘మైసా’ కీలక షెడ్యూల్ పూర్తి.. గిరిజన యువతిగా రష్మిక!



**కేరళలో జరిగిన లాంగ్ షెడ్యూల్ ముగింపు**

**గిరిజన యువతిగా సరికొత్త పాత్రలో రష్మిక**

**హై-ఆక్టేన్ స్టంట్స్ కోసం బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ**

**విజయ్ దేవరకొండ, షాహిద్ కపూర్‌లతోనూ కొత్త సినిమాలు**

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం ‘మైసా’కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. ‘మైసా’ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి ‘కాక్‌టెయిల్ 2’లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది. అలాగే విజయ్ దేవరకొండతో కలిసి ‘రణబాలి’ అనే పీరియడ్ డ్రామాలో కూడా ఆమె కనిపించనున్నారు.

# మెట్ గాలాలో ఇషా అంబానీ రాయల్ లుక్.. 1800 క్యారెట్ల వజ్రాల బ్లౌజ్.. నిజాం కాలపు నగల మెరుపు!

**మెట్ గాలా వేదికపై భారతీయ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన ఇషా**

**ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా రూపొందించిన ప్రత్యేక చీరలో మెరిసిన ఇషా అంబానీ**

**అంతర్జాతీయ వేదికలపై భారతీయ డిజైనర్ల దుస్తులనే ధరిస్తున్న ఇషా**

మెట్ గాలా 2026 వేదికపై రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ ముద్దుల తనయ ఇషా అంబానీ తన అద్భుతమైన వస్త్రధారణతో భారతీయ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పారు. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా రూపొందించిన ప్రత్యేకమైన చీరకట్టులో ఆమె మెరిసిపోయారు. ఈ చీరపై చేత్తో చిత్రించిన ‘పిచ్వాయ్’ (గ్రాఅషిష్ట్రఖుఅ) కళాఖండాలు అందరినీ ఆకట్టుకున్నాయి. న్స రీటెయిల్ సంస్థ ‘స్వదేశ్’కు కళాకారులు స్వచ్ఛమైన బంగారు తీగలతో నేసిన అంచు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ 1800 క్యారెట్ల వజ్రాలు, ఎమరాల్డ్స్, పోల్కీ నగలతో మెరిసిపోవడమే కాకుండా... అందులో నిజాం నవాబుల నాటి అరుదైన ‘సర్ పేచ్’ (ఖుతీజూవష్ట్ర) ఆభరణాన్ని చేర్చడం ఒక చారిత్రాత్మక స్పర్శను ఇచ్చింది. ఈ ఆభరణాలన్నీ తన తల్లి నీతా అంబానీ కలెక్షన్ లోనివని ఇషా పేర్కొన్నారు. వీటితో పాటు, సుబోధ్ గుప్తా రూపొందించిన క్రోచెట్ బ్యాగ్‌లో మామిడి పండును పట్టుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సౌరభ్ గుప్తా పేపర్, ఇత్తడితో రూపొందించిన ‘గజ్రా’ను తలలో అలంకరించుకోవడం ద్వారా ఆమె భారతీయ మూలాలను అద్భుతంగా ప్రతిబింబించారు. అంతకుముందు జరిగిన ప్రీ-మెట్ గాలా పార్టీలో కూడా భారత్‌లోని 26 రకాల విభిన్న ప్రాంతీయ హస్తకళల బోర్డర్లతో రూపొందించిన డ్రెస్‌ను ధరించి ఆమె అందరినీ ఆశ్చర్యపరిచారు. గత మూడేళు ్లగా రాహుల్ మిశ్రా, అనామికా ఖన్నా వంటి భారతీయ డిజైనర్ల దుస్తులనే ధరిస్తూ, ఇషా అంబానీ అంతర్జాతీయ వేదికపై భారతీయ ఫ్యాషన్‌కు బలమైన ప్రాతినిధ్యం వహిస్తున్నారు.





# ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు: ‘అగ్లీ స్టోరీ’పై అవికా గోర్

‘చిన్నారి పెళ్లికూతురు’, ‘ససురాల్ సిమర్ కా’ వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, ఉయ్యాల జంపాల వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి.. అవికా గోర్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా తెలుగు చిత్రం ‘అగ్లీ స్టోరీ’. తాజాగా ఈ చిత్రం గురించి అవికా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమా విషపూరిత (టాక్సిక్) ప్రేమకథలను గ్లామర్‌గా చూపించబోదని, వాటి వాస్తవ పరిణామాలను మాత్రమే ఆవిష్కరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవికా గోర్ మాట్లాడుతూ, “టాక్సిక్ బంధాలను ఆకర్షణీయంగా చూపించే ఉద్దేశం మాకు లేదు. అలాంటి సంబంధాలు ఒక వ్యక్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వాస్తవికంగా చూపించాలనుకున్నాం. అందుకే దానివల్ల కలిగే అసౌకర్యం, గందరగోళం, భావోద్వేగ నష్టం వంటి పర్యవసనాలపైనే దృష్టి సారించాం. పైకి అది అభిరుచిలా కనిపించినా, అది ఆరోగ్యకరం కాదనే సత్యాన్ని మా కథ చెబుతుంది” అని వివరించారు. కథ చెప్పడంలో ప్రేక్షకులకు నిజాయతీగా ఉండటమే నటిగా తన బాధ్యత అని ఆమె అన్నారు. “ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు. ఈ కథ ఆ పని చేయదని నేను నమ్ముతున్నాను” అని అవికా తెలిపారు. ప్రణవ్ స్వరూప్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. రియా జియా ప్రొడక్షన్స్ పతాకంపై సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రంలో రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించగా, శ్రీ సాయి కుమార్ దార సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.